విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, ఏప్రిల్ 2025

వరికి మద్దతు ధర కల్పించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-శింగనమల : జిల్లాలో అతిపెద్ద చెరువులలో మొదటి స్థానాన్ని ఆక్రమించిన శింగనమల శ్రీరంగరాయల చెరువు ఆయకట్టు కింద రైతులు వేలాది ఎకరాలలో వరి పంటను సాగు చేశారని, ఇప్పుడు కోత దశలో ఉన్నందున శింగనమలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు డిమాండ్ చేసిన అధికారుల్లో చలనం లేదన్నారు. పంట చేతికొచ్చే సమయంలో కూడా వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. రైతులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరిని కొనుగోలు చేయాలని కోరారు.

దేశ స్వాతంత్ర సాధనలో కమ్యూనిస్టు ఉద్యమం కీలకం

సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: బ్రిటిష్ వారిని తరిమికొట్టి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడంలో కమ్యూనిస్టు ఉద్యమం(సీపీఐ) కీలక పాత్ర పోషించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తెలిపారు. ఆదివారం నగర శివారులోని నవయుగ కాలనీ శాఖ ప్రథమ సిపిఐ మహాసభ శాఖ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగింది. దాదాపు 300 మంది ప్రజలు హాజరయ్యారు. ముందుగా జాఫర్ జెండా ఆవిష్కరణ చేశారు. సి.పి.ఐ జిందాబాద్ ! ఎర్ర జెండా ఉద్యమాలు వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఆప్రాంతం హోరెత్తింది, మహాసభల ప్రారంభానికి ముందు పహల్గెను ఉగ్రదాడిలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... దేశంలో మోడిపాలన అభివృద్ధివైపు కాకుండా మతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను నడ్డి విరుస్తున్నారని, ముస్లిం వ్యతరేక చట్టలు తీసుకొచ్చి వారి హక్కులను హరించి వేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యంగ నిర్మాణ అంబేద్కర్ సైతం పార్లమెంట్ వేదికగా అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధకరమన్నారు. నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ నగరంలో దంపింగ్ యాడ్ సమస్య వల్ల ప్రజలు ఆనారోగ్య పాలవుతున్నా పాలకులు పట్టనట్లుగా వ్యాహరించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కరం చూపకపోతే పాలకులు ఇంటి ముందు చెత్తతో నిరసన చేపటాల్సింది వస్తుందని హెచ్చరించారు. నగరపాలక సంస్థ అధికారుల్లో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు బి.రమణ, కె.అల్లీపేరా, కార్యవర్గ సభ్యులు చాందు బాష, శ్రీనివాస్, మున్నాఫ్ ఏఐవైఎఫ్ నగర్ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక.. నవయుగకాలని ప్రథమ మహాసభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు ప్రకటించారు. నూతన కార్యదర్శిగా జి.రాజు సహాయ కార్యదర్శి సి.హరి, ఎస్.జాఫర్‌తో పాటు 21మందిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు..

భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: అంధ అనాథ బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆకాంక్షించారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీవో ఆఫీస్ రోడ్‌లో ఉన్న మీనాక్షి సమ్మిళిత వికాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సంస్థలో చదువుతున్న అంధ, అనాధ బాలికల క్షేమ సమాచారాలను, అన్ని సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీనాక్షి సమ్మిళిత వికాస కేంద్రం సంస్థ ద్వారా లబ్ది పొందుతున్న బాలికలను అభినందిస్తూ, ఇంకా భవిష్యత్తులో మంచి స్థాయికి రావాలన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను అభినందిస్తూ మరిన్ని సేవలు సమాజానికి అందించాలని కోరారు. వెంటనే వారికి తగురీతిలో సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సంస్థ కోరిన విధంగా వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని, వారం లోపల ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్, సంస్థ నిర్వాహకులు రవికాంత్ రమణ టీచర్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

గుంతను పూడ్చివేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పశువుల ఆసుపత్రి గేటుకు అడ్డంగా ఉన్న గుంతను పూడ్చి వేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పశువుల ఆసుపత్రి వద్ద గేటుకు అడ్డంగా ఉన్న గుంతను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ త్రాగునీటి పైపులైన్ కోసం కాంట్రాక్టర్లు పశువుల ఆసుపత్రిలో గుంత తవ్వి పైపులైను వేసి తర్వాత ఆ గుంతను పూడ్చడం మరిచిపోయారని పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రికి వస్తున్న పశుపోశకులు ఆవులు, బర్రె, ఎద్దులు, గేటు వద్ద నుంచి ఆసుపత్రిలోకి తేవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పశువుల రైతుల కష్టాలను చూసి పశు వైద్యాధికారి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడం దారుణం అన్నారు. తక్షణమే గుంతను పూడ్చివేయాలని, లేనిపక్షంలో పశువుల రైతులతో కలిసి పశువుల ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్రహం, నాగార్జున పాల్గొన్నారు.

శారీరక లోపం సాహిత్య రచనలకు అడ్డుకాదు.. ఆచార్య బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: శారీరక లోపం సహిత రచనకు అడ్డు కాదని స్వాతి చినుకు నవలా రచయిత పీజీల వెంకటేష్ నిరూపించారని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఆచార్యులు బాలసుబ్రమణ్యం అన్నారు. తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ నిర్వాహణలో స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో పీజీ వెంకటేష్ రచించిన స్వాతిముత్యం నవల, మన ప్రభుత్వాధి నేతలు సంయుక్త సమాచార గ్రంథం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఆచార్య ఎ. వి. రమణ అధ్యక్షతన జరిగింది. తెలుగు వెలుగు సంస్థ టీవీ రెడ్డి వక్తలను ఆహ్వానించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందే ఇటీవల పెహల్గాంలో ఉగ్రవాద దాడిలో ఆశువులుబాసిన మృతులకు నివాళు లర్పించారు. ఉగ్రవాదాన్ని ఖండించాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ పుస్తకం రాయడం హస్తభూషణమే కాదు ,మనో భూషణం, మేధోభూషణం అని వెంకటేష్ రుజువు చేశారని పేర్కొన్నారు. పుస్తక సమీక్షకులు డా"తూముచెర్ల రాజారామ్ మాట్లాడుతూ రచయిత స్త్రీల పట్ల స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండడం వలన రచయిత "స్వాతి చినుకులు" నవల రాయగలిగారని, "మన ప్రభుత్వం నేతలు" పుస్తకంలో నేతలు రాష్ట్రాలు సంక్షిప్త సమాచార గ్రంథంగా వెలువడడం అభినందనీయం అన్నారు.

అతిథులు విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.రంగస్వామి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ అంకె శ్రీనివాస్, జిరాసం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, ట్రినిటీ మానసిక వికలాంగుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమణిలు మాట్లాడుతూ రచయిత శ్రీ స్వభావాన్ని ఆవేదనను అర్థం చేసుకున్నాడు కనుకనే స్వాతి చినుకు నవలను చాలా బాగా రాశారని శరీరానికి అంగవైకల్యం ఉన్న మెదడు చురుగ్గా పనిచేస్తున్నదని అందుకే ఇప్పటికే మూడు పుస్తకాలు రాయగలిగారని రచయితను అభినందించారు. డాక్టర్ ఎంకే రామలింగయ్య, గోశాల నారాయణస్వామి ఆలపించిన ఉద్దీపన గీతాలు సభికులను ఉత్తేజపరిచాయి. కార్యక్రమంలో జిరసం నాయకులు డా"జెన్నే ఆనంద్ కుమార్, మధుర శ్రీ, వన్నప్ప, ఉమర్ అలీషా పీఠం అధ్యక్షులు రియాజుద్దీన్, మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, శంకరరెడ్డి ,ప్రసాద్,గుడిపాటి సూర్యం,కేఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంటల్లో కాలిపోయిన మొక్కజొన్న పంట

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణ రెడ్డి మొక్కజొన్న పంట ఆదివారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. పక్క పొలంలో చెత్తకు నిప్పంటించగా ఆ నిప్పులు నారాయణ రెడ్డి మొక్కజొన్న పంట పాకి పూర్తిగా కాలిపో యింది. విషయం తెల్సుకున్న వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు, మాజీ జడ్పీటీసీ వెన్నపూస వెంకట్రామి రెడ్డి, సర్పంచ్ అశోక్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి పొలానికి వెళ్లి రైతు పరిశీలించి బాధితుని న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటన పై బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆర్‌డీటీ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి..

విశాలాంధ్ర-కణేకల్లు : కళ్యాణదుర్గం బత్తలపల్లి కనేకల్ హాస్పిటల్స్ ద్వారా వేల మంది మహిళలకు ప్రసవాలు ప్రజల ఆరోగ్యాలు కాపాడటంలో ఆర్‌డిటి సంస్థ ఉన్నత సేవలను అందిస్తోందని, ఈ తరుణంలో ఎఫ్ సీఆర్ఏ కింద వచ్చే ఫారిన్ నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులు అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) స్థాపించారని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించే లక్ష్యంగా అడుగులు వేశారన్నారు. కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్' కార్యక్రమాన్ని ప్రారంభించి వేలాదిగా బావుల తవ్వకం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందని వివరించారు. కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడిందని, గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, సుస్థిర అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికారపరచడం, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డీటీ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక-క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడానికి మొబైల్ లైబ్రరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడంతోపాటు స్కాలర్షిప్లు అందిస్తోందని పేర్కొన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిందని, రోజువారీ 3వేల మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు వృత్తి శిక్షణలు,వైకల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి, కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తున్నదని పేర్కొన్నారు. వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి ఆదా, ఉత్పత్తి పెంపు సాధించిందని వివరించారు. సౌర ఫలకాల సహాయంతో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు.

నేడు, రేపు సనపలో పెద్దమ్మ దేవర

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండల పరిధిలోని సనప గ్రామంలో సోమ, మంగళ వారాలలో పెద్దమ్మ దేవర వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం గ్రామంలో ప్రతి సామాజిక వర్గం నుంచి పెద్దవారిని ఎంపిక చేసుకొని గ్రామం అంతా ఐక్యతతో దేవర నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామస్తులు తెలియజేశారు.

35 ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర... గ్రామంలో 35 ఏళ్ల తర్వాత పెద్దమ్మ దేవర నిర్వహిస్తున్నామని ఇది గ్రామ ఐక్యతకు చిహ్నమని గ్రామ సర్పంచ్ గౌతమి పేర్కొన్నారు. దేవర కోసం గ్రామ ప్రజలంతా తమ బంధుమిత్రులను ఆహ్వానించారని, వేయి కుటుంబాలు ఉన్న గ్రామం ఎలాంటి అసౌకర్యాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామదేవరను ఆదర్శవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

భారీ బందోబస్తు ఏర్పాటు .. సనప గ్రామంలో పెద్దమ్మ దేవర దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, రెండు డ్రోన్లు, రెండు స్పెషల్ టీమ్స్, 100 మంది సిబ్బంది బందోబస్తును పర్యవేక్షిస్తారన్నారు. సనపలో మూడు చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని ఒక్కొక్క చోట దాదాపు 2000 ద్విచక్ర వాహనాలు నిలుపవచ్చునన్నారు. అనంతపురం నుంచి వచ్చే వారికి ఒక చోట , తోపుదుర్తి వైపు నుంచి వచ్చే వారికి ఒకచోట, వేపచెర్ల వైపు నుంచి వచ్చే వారికి ఒకచోట పార్కింగ్ స్థలం నిర్ణయించామన్నారు. దేవరకు వచ్చే వారంతా నిర్ణీత పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలు నిలపాలని గ్రామంలోకి ఎవరి వాహనాలకు అనుమతి లేదని అందరూ సహకరించాలని సిఐ పేర్కొన్నారు. ఇటుకలపల్లి ఎస్సై విజయ్ కుమార్ మరికొందరు ఉన్నతాధికారులు రక్షణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారన్నారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలో విద్యుదాతానికి గురై గ్రామానికి చెందిన శ్రీరామ్ (33) అనే కౌలు రైతు మృతి చెందాడు. గ్రామానికి చెందిన అనందరెడ్డి అనే రైతుకు చెందిన 6 ఎకరాలు భూమిని కౌలుకు తీసుకోని జీవనం సాగిస్తున్నారు. వారం రోజుల క్రితం సజ్జ పంట సాగుచేశాడు. ఈక్రమంలో శనివారం అర్ధరాత్రి వ్యవసాయ మోటర్లుకు విద్యుత్ సరఫరా ఇవ్వడంతో ఈ మేరకు సజ్జపంటకు నీరు పెటేందకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడికి భార్య మహాలక్ష్మి, కొడుకు శీనా, కుమార్తె చందు ఉన్నారు. ప్రభుత్వమే మృతుడి కుటుంబాన్ని అదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. పోలీసులను వివరణ కోరగా మాకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

నీటి సమస్య తీర్చిన వైసీపీ నేత

విశాలాంధ్ర-యాడికి : మండలం లోని పిన్నేపల్లి గ్రామంలో ఆదివారం వైసిపి యాడికి మండల కన్వీనర్ సంజీవ రాయుడు తన సొంత ఖర్చులతో తాగునీటిని సరఫరా చేశారు. గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న పిన్నేపల్లె గ్రామ ప్రజలకు నీటిని సరఫరా చేసే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటిని వృధా చేయరాదని వరుస క్రమంలో నీటిని పట్టుకోవాలని ఆయా కాలనీవాసులకు తెలియజేశారు. ఈ మేరకు సంజీవరాయుడు ఔదార్యాన్ని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.

అన్నంలో పురుగులున్నా పట్టించుకోరా..?

చలనం లేని సెంట్రల్ యూనివర్సిటీ వీసీ

- ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో ఆదివారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంలో పురుగులు వచ్చాయని తక్షణమే కాంట్రాక్టర్ను మార్చాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు ,కుల్లాయిస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షా ,ప్రధాన కార్యదర్శి హనుమంతరాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. తినేటువంటి అన్నంలో పురుగులు ఉన్నాయనీ అధికారులకు తెలియజేసిన పట్టించకోవడం లేదని మండిపడ్డారు. కొన్ని రోజులుగా ఇదే సమస్య జరుగుతా ఉందని యూనివర్సిటీ విద్యార్థులు,అధికారులకు తెలియజేసిన ఏ మాత్రం పట్టించుకోలేద నీ ఆరోపించారు. దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న యూనివర్సిటీ లో నిత్యం 15 నిమిషాల ముందే ఆహారం తీసి పెట్టేస్తున్నారు.నిత్యం 100 మందికి పైగా ఆకలితో ఉంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ప్రతి నేల 3000 కడుతున్నా సరైన ఆహారం ఏర్పాటు చేయడం లో యూనివర్సిటీ అధికారులు విఫలమవుతున్నారన్నారు.నాణ్యత లేని భోజనం పెడుతున్నారని మండిపడ్డారు.. నాణ్యతలేని భోజనం తినడం వల్ల విద్యార్థులు అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఫుడ్ కాంట్రాక్టర్ ని తొలగించాలని అనేకసార్లు తెలియజేసిన ఏ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి అనుకూలంగా ఉన్న వ్యక్తికి ఫుడ్ కాంట్రాక్టర్ను కట్టబెట్టి నాణ్యతలేని ఫుడ్డును పెడుతున్నారని తక్షణమే సెంట్రల్ యూనివర్సిటీ ఫుడ్ కాంట్రాక్టర్ను మార్చి వివిధ రాష్ట్రాల నుంచి విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.. అనేక సమస్యలు ఉన్నప్పటికీ కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ యూనివర్సిటీని సందర్శించి అనేక సమస్యలు తెలుసుకున్న అవి పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

యం.యం.హాళ్ళిలో టెన్నిస్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఎంఎం హళ్లిలో ఆదివారం పయ్యావుల సోదరులు ఆశీస్సులతో టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్లు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పూజారి రాజు. మాజీ మండల టిడిపి కన్వీనర్ దేవేంద్ర, నాయకులు వన్నూరు స్వామి, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ ఎస్.కె జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న అధ్యక్షతన ఘనంగా అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 24 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ స్నేహితులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయులు నారాయణ, శ్రీనివాసులు, తిరుపతయ్య, పాండురంగ, లక్ష్మీ, సురేష్ కృష్ణమూర్తి రాజేశ్వరి, శివరాజేశ్వరి, సిద్ధప్ప ఆంజనేయులును విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మహేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని గుంతకల్లప్ప ఫంక్షన్ హాల్‌లో ఏఐటీయూసీ నియోజకవర్గ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మహేష్ అధ్యక్షత వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, ఏటియుసి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వికే కృష్ణుడు, ఏఐటియుసి మండల అధ్యక్షులు, కోశాధికారి సురేష్, ఈశ్వరయ్య, మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోనే గుంతకల్ మండలంలోని 400 మంది పైచిలుకగా ఉన్న హమాలీలు ఉన్నారు. ఇంత పెద్ద గా జిల్లాలో ఎక్కడ లేరు ఉన్న కార్మికులు అట్టడుగున వర్గాలంటే సరిపోని వారు వారిని కిందికి తొక్కి పడేస్తున్నారని అసంఘటిత రంగంలో పనిచేసేవారు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణంలో పని చేసుకుంటూ వారి సంక్షేమం కోసం కుటుంబాన్ని పోషించుకుంటున్నారు అని అన్నారు. అందుకే వారికి సంక్షేమ బోర్డును కల్పించాలని ప్రభుత్వం అప్పట్లో భవన నిర్మాణ కార్మికులు చనిపోతే ఆరు లక్షల రూపాయలు వస్తుండేది, ఇప్పుడు 60 రూపాయలు కూడా రావని ఆయన ఎద్దేవా చేశారు. ఇలాంటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వానికి రెడ్ కార్పొరేట్ పరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చింది అందువల్లే సంక్షేమ బోర్డు ను ఏర్పాటు హమాలీలకు కావలసిన హక్కులను సాధించాలని , రోజుకు 1200 రూపాయలు ఉంటేనే కుటుంబం గడుస్తుందని దీనిపై కూడా పార్లమెంట్లో చెప్పడం జరిగింది. 45 సంవత్సరాల నుండి ఏఐటీయూసీ పార్టీలో కొనసాగుతున్న హమాలీలు ఐదుసార్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా గెలిపించుకున్నారు వీటిలో మిల్ హమాలీలు యూనియన్లు ,బస్టాండ్ యూనియన్లు , గడేకల్ యూనియన్ ఏర్పడి ఆ సంఘం గౌరవం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పట్టణంలో నియోజకవర్గంలో సుమారు 40,000 మంది హమాలీలు కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రజా సమస్యలు కూడా హమాలీలు చేయాలని అన్నారు. ఎండాకాలం కాబట్టి మీ ఆఫీస్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అప్పట్లో హమాలీలు బస్టాండ్ దగ్గర గాది లింగప్ప హయంలో బస్టాండ్ హమాలీలు మిల్లు హమాలీలు సేవా కార్యక్రమాలు చేశారని ఇప్పుడు కూడా గొప్పగా చెప్పవచ్చని అన్నారు కమ్యూనిస్టు పార్టీ, ఏ టి యు సి హమాలీలను చెడు వ్యసనాలకు పోకుండా కుటుంబాలను పిల్లలను బాగా చూసుకోవాలని అన్నారు. దోనేకల్లో, మిల్లు బస్టాండు, గుత్తి హమాలీలు,వైటి చెరువు హమాలీలు ఏదైనా తప్పు చేసే విధంగా ఉంటే స్థానిక నాయకులు చూసుకోవాలని వారికి మంచి మాటలు నేర్పించే విధంగా ఉండాలని అన్నారు .హమాలీల సంఘం ఆవిర్భజించి 45 ఏళ్లు ఏర్పడి అయ్యింది కష్టజీవులు కార్మికులు గుంతకల్లునే కాదు జిల్లాలో కూడా హమాలీలు రైతులకు ఉపయోగపడుతున్నారని ప్రతి ఊర్లో ఏఐటీయూసీ యూనియన్ లో 150 మంది హమాలీలు ఏఐటియులకి చేరడం జరిగింది. ఫలగమలో ముస్లింలు సాహసించి కొంతమందిని కాపాడారు అలాగే మహారాష్ట్ర కూడా కొంతమందిని కాపాడారు నీ అన్నారు. ఈ సదస్సు ఉద్దేశం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సమగ్రవంతంగా చట్టం చేయాలని గుంతకల్ నియోజకవర్గం సదస్సు జిల్లాలో ప్రతి హమాలీలకు అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బి గోవిందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, ప్రజానాట్యమండలి నాయకులు కొల్లాయి స్వామి, రైతు సంఘం జిల్లా దేవేంద్ర, హమాలి యూనియన్ నాయకులు, హమాలీలు పాల్గొన్నారు.

బి.యాలేరు క్రికెట్ టీం విజేత కూడేరు

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలోని బి యాలేరు గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆశీస్సులతో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొలిమేర పెద్దమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. బి.యాలేరు టీం తో కూడేరు టీం తలపడగా కూడేరు టీం విన్నర్, ఆతిత్య బి యాలేరు టీం రన్నర్ గా నిలిచింది. మొదటి బహుమతిగా రూ.30 వేలు విన్నర్ టీంకు బండి పరశురాం నగదు బహుమతి అందించగా రన్నర్ గా నిలచిన బి యాలేరు టీంకు రెండవ బహుమతిగా రూ.15లు కర్రి ఆవుల పెద్దన్న నగదు బహుమతి అందించారు టిడిపి మండల ఇన్చార్జి ఎమ్మెల్యే సోదరుడు బాలాజీ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రన్నర్ విన్నర్ కప్పులను అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, నాయకులు వెంకటనారా యణ, కృష్ణమోహన్ చౌదరి, బండి పరశురాం, కర్రి ఆవుల పెద్దన్న పాల్గొన్నారు.

ఉరవకొండలో భారీ వర్షం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం వరకు ఎండ వేడిమి ఉన్నప్పటికీ ఒక్కసారిగా వాతావరణం మారిపోయి చల్లబడింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఉపశమనం కలిగించింది.

చిప్పిగిరి లక్ష్మీనారాయణ హత్య దారుణం

విశాలాంధ్ర-గుంతకల్లు : కర్నూలు జిల్లా గుంతకల్ నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చిప్పిగిరి లక్ష్మీనారాయణను దారుణంగా హత్య చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ ప్రయాణిస్తున్న కారును టిప్పర్‌తో ఢీకొట్టి దారుణంగా హతమార్చడం.. పిరికి పందల దుశ్చర్యలకు పరాకష్ట అన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, ఏప్రిల్ 2025

కాల్షియం కార్బైడ్‌తో మాగబెట్టిన పండ్లు.. ప్రాణాంతకం

చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-కదిరి : ప్రతి సీజన్‌లో అందుబాటులోకి వచ్చే పండ్లు తినడం వల్ల శరీరంలోని రక్త కణాలు వృద్ధి చెంది వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు చెబుతున్నారు. అయితే మార్కెట్లో ప్రతినిత్యం పండ్లను సీజన్ కంటే ముందే తెప్పించి కాల్షియం కార్బైట్‌తో మగ్గబెట్టి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు వ్యాపారులు. అరటి, మామిడి, చీనీ, జామ, కమలా, బొప్పాయి వంటి కాయలను పచ్చిగానే తీసుకువచ్చి రసాయనాలు కలుపుతుండటం కారణంగా క్యాన్సర్, లివర్ పాడవడం, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం, మైగ్రెషన్, గ్యాస్ ట్రబుల్, అల్సర్, కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఎక్కడైనా సరే పచ్చి పండ్లను తెచ్చి మార్కెట్లో అమ్ముతున్న వ్యాపారులపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు పెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించినప్పటికీ అధికారులలో చలనం లేదు. ఇప్పటికే పాలు, ఉప్పు చక్కెర, బియ్యం, పప్పు, నూనెలు కల్తీమయం అయ్యాయి ప్రజా ఆరోగ్యానికి గ్యారెంటీ లేకుండా పోయింది. కదిరి పట్టణంలో చాలా వరకు మండీలలో పచ్చికాయలను ముందుగానే తీసుకువచ్చి అధిక ధరలకు ఆశపడి కార్బైడ్స్ వినియోగించి మగ్గపెట్టి ప్రజల సొమ్ముతో తమ జేబులు నింపుకుంటున్నారు. ఆహార భద్రత అధికారులు ఇవన్నీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణ.

నియంత్రణలో అధికారుల వైఫల్యం : కాల్షియం కార్బైడ్స్ వాడకంపై సంబంధిత అధికారులు నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంత జరుగుతున్న జిల్లా యంత్రాంగం చోద్యం చూస్తుంది. కాల్షియం కార్బైడ్ నిషేధంపై ప్రత్యేక చర్యలు చేపట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

ఆర్‌డీటీ సేవలు యధావిధిగా కొనసాగించాలి

సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

విశాలాంధ్ర-ధర్మవరం : ఆర్‌డీటీ సేవలు యధా విధంగా కొనసాగించాలని పేదలకు న్యాయం జరగాలని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు, పట్టణ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్దించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్డిటి కల్పతరువు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి సమాన అవకా శాలు, సంపదను అందరికి అందించడానికి సంస్థను ప్రారంభించిందన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో సంస్థను ఏర్పాటు చేసి కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించి, తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిం దన్నారు. మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్నవ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లులో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిం దని తెలిపారు. ఇక్కడ అంగవైకల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తోం దన్నారు. వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి ఆదా, ఉత్పత్తి పెంపు సాధించిందన్నారు. ఫెర్రర్ మరణానంతరం ఆయన కుమారుడు మంచో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. పేదల సంస్థగా పేరొందిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చిందన్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫిసిఆర్ఏ) కింద వివిధ దేశాల నుంచి ఆర్డీటీకి అందుతున్న సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణ నిలిపివేయడాన్ని ఖండించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులే కాకుండా నేరుగా విదేశాల నుంచి నిధులు తెచ్చి, అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం మంచో ఫెర్రర్ కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాయలసీమ ప్రాంతంలో రాజకీయాల కతీతంగా పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు సమాయత్త మవుతున్నారని తెలిపారు. ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్‌ను పునరుద్ధరించాలని కోరారు.

ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల పహల్గాంలో హిందువులను టార్గెట్ చేసి ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని తెలుపుతూ, మృతులకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ప్రధానమంత్రి ఇటువంటి దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. తూటాకు తగిన సమయంలో భారత్ తప్పక సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రదాడులు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన కుటుంబాలకు కేంద్రం చేయూతనిస్తూ ఆదుకోవాలని తెలిపారు.

గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని టూ టౌన్ పరిధిలో రౌడీ షీటర్లు గొడవలు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు సిఐ రెడ్డప్ప కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. గొడవలు, అల్లర్లను ప్రోత్సహించినట్లు తెలిసినా కూడా మీపై చర్యలు తప్పవని తెలిపారు. రౌడీ షీటర్లపై తాము ప్రత్యేక నిఘా కూడా ఉంచినట్లు తెలిపారు.

మానస నృత్య కళా వార్షికోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మానస నృత్యకళా కేంద్రం వారి ఐదవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించామని నాట్య గురువు మానస తెలిపారు. శ్రీనివాస కళ్యాణ నృత్య రూపకం ఒక గంట పాటు నిర్విరామంగా జరిగిందని తెలిపారు. మొత్తం 25 మంది చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. తదుపరి ప్రముఖ నాట్య చారిని ముంగుర హరిని చేతులమీదుగా పెద్ది పోగు ఆనంద్, బాపనపల్లి వెంకట స్వామి చేతులు మీదుగా గురువు మానసను ఘనంగా సత్కరించామని తెలిపారు. వెంకటేశ్వరస్వామి అవతారంలో సోమశేఖర్, అలివేలు మంగగా గురువు మానస, లక్ష్మీదేవిగా హరిణి, అన్నమయ్యగా కె.ఎస్. కృష్ణ నిర్వహించారు.

25 సంవత్సరాల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర, తాడిమర్రి : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి తాడిమర్రి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి అనేక రంగాలలో స్థిరపడ్డ 1999, 2000 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకమై తమ అనుభవాలను అనుభూతులను పంచుకొని ఒకరినొకరు ఆప్యాయం గా పలుకరించుకున్నారు. అప్పటి పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు చదువు చెప్పిన గురువులకు కాళ్లు కడిగి పూజించారు. తాము నేర్పిన విద్య విద్యార్థులకు ఇంత విలువైన గుణం నేర్పిందని గురువులు ఆనంద డోలికల్లో మునిగి తేలియాడుతున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ స్నేహితులు ఎక్కడున్నా సుఖశాంతులతో జీవించాలని.. ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ తోటి స్నేహితులకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్దామని నిర్ణయించారు.

జిల్లా జడ్జి భీమ్‌రావుకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో రహదారులు భవనాలు అతిథి గృహం నందు జిల్లా జడ్జి భీమ్ రావు, ఆదివారం పెనుకొండకు విచ్చేయగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, జూనియర్ సివిల్ జడ్జ్ బొజ్జప్ప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, ఆర్డీవో ఆనందరావు, ఎమ్మార్వో శ్రీధర్, న్యాయవాదులు నాగరాజు, శివశర్మ, బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు, పాల్గొని ఆయనకు స్వాగతం పలుకుతూ అందరిని పలకరించారు, అనంతరం జడ్జి భీమ్ రావు మాట్లాడుతూ పెనుకొండకు జిల్లా కోర్టు రానున్నదని అలాగే జిల్లా కోర్టుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే కోర్టు సముదాయ భవనం ఏర్పాటుకు కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు, అనంతరం జిల్లా జడ్జి కృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన దేవాలయాలను పురాతన కట్టడాలను సందర్శించారు అనంతరం కొండపైన ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కూడా వెళ్లి దర్శించుకున్నారు. అలాగే జైనుల ప్రాముఖ్యత కలిగిన జైన దేవాలయం కూడా సందర్శించారు జడ్జి వెంట స్థానిక జడ్జీలు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజలకు కంటి చూపు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గల పేద ప్రజలకు మంచి కంటి చూపును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ లక్ష్యము అని అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు, కార్యదర్శి ఆకులేటి రమేష్ బాబు, కోశాధికారి ఉలవల నాగేంద్ర తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరానికి దాతగా కీర్తిశేషులు గూడూరు నాగయ్య జ్ఞాపకార్థం వీరి కుమారులు గూడూరు మోహన్‌దాస్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ శిబిరంలో 93 మంది కంటి రోగులు, వైద్య చికిత్సలను అందుకోగా 72 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచిత ఆపరేషన్లు, ఉచితంగా అద్దాలు అందిస్తామన్నారు. కంటి టెక్నాలజీ డాక్టర్ నాగేంద్ర పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో మెటికల కుళ్లాయప్ప, రాజగోపాల్, సాగా సురేష్, గోశే రాధాకృష్ణ, గవ్వల రాధాకృష్ణ, చందా నాగరాజు, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల బహిరంగ వేలం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రొహిబిషన్ అధికారి గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు,పాన్ కార్డుతో పాటు రూ.5 వేలు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. వాహనాలు సాధించుకున్న వారు జిఎస్టి చెల్లించాలన్నారు.

ఉగ్రవాదంపై కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కొత్తచెరువు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చిత్రావతి సాహితీ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉగ్రవాదంపై కవిత పోరు అనే అంశంపై కవి సమ్మేళన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సమస్త అధ్యక్షుడు భీమనినీ జనార్ధన్, అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం మానవాళ్ళకే ప్రమాదకరమని ఇలాంటి వాటిని ఎవరూ ప్రోత్సహించ కూడదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మాణిక్యం ఇసాక్,విజయ్ కుమార్, ఎల్ఐసి చినరాయుడు, అమర చంద్రబాబు, షామీర్, రవి,తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకంతో జిల్లా ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-గోరంట్ల: హేమావతి పర్యాటక వలయం పనులు ప్రారంభమైతే జిల్లా పర్యాటక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని పర్యాటకరంగ నిపుణుడు, చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా... అనంతపురం జనసేన నాయకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గోరంట్ల మాధవ రాయల గుడిలో ఆయన మాట్లాడారు. సరికొత్త పర్యాటక వలయం ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందని, ఆ వలయంతో హేమావతి,లేపాక్షి ,పెనుకొండ, గోరంట్ల, మేరెడ్డిపల్లి, వానవోలు, కదిరి, కటారుపల్లి, తిమ్మమ్మ మర్రిమాను తదితర ప్రదేశాల్లోని ఆలయాలు మౌలిక సదుపాయాల కల్పనతో సర్వాంగ సుందరంగా రూపొందుతాయని వివరించారు. అంతేగాక జిల్లాలో ఆర్థిక అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. జనసేన నాయకులు రాయుడు, రామకృష్ణ, అర్జ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, బిజెపి నాయకుడు సాయిరాం, టిడిపి నాయకుడు రాజారెడ్డి,ఎల్ ఎన్ నారాయణ స్వామి ఉన్నారు.

రోగికి ఆక్సిజన్ మిషన్ సహాయం

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల కూరగాయల మార్కెట్ వీధిలో నివాసముంటున్న బాబా జాన్ భార్య షకీలా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతి రోజు 3 గం.లు మిషన్ ద్వారా ఆక్సిజన్ తీసుకొనుటకు హాస్పిటల్‌లో చూపించలేని స్థితిలో ఉన్నారని జమియత్ ఉలమా సభ్యులకు తెలియజేశారు, జమియత్ ఉలమా ఒక్క మాటకి అందరూ సహకరించి రోగికి రూ.30 వేల విలువ గల ఆక్సిజన్ మిషన్‌తో పాటు ఖర్చులకు రూ.2500లు సహాయం అందజేశారు కార్యక్రమంలో జమియత్ ఉలమా గోరంట్ల మండలం అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా, జామియా మౌలానా అబుఫైజ్, క్యాషియర్ మునాఫ్, ముఖ్తీయార్ పాల్గొన్నారు.

మేడే ర్యాలీని జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని మున్సిపల్ జేఏసీ కార్యాలయంలో ఏఐటీయూసీ తాలూకా సమితి సమావేశం తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి.బాబు, జిల్లా ఉపాధ్యక్షులు చౌలూరు సిపి. రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్నిచోట్ల మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ 1వ తేదీ చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోజు మండల తహసిల్దార్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి నరేష్, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్దగిరి సురేష్, ఉపాధ్యక్షులు ఈరప్ప, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి నౌషద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమల్ భాష, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జియా, ఉపాధ్యక్షులు అన్సార్, సహాయ కార్యదర్శి ఫాజిల్, రహమతుల్లా, తూమకుంట పారిశ్రామిక వాడా కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో టీడీపీ నాయకులు ముఖాముఖి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ 10వ వార్డు వెంకటాపురం తండా, పరమేశ్వరపురం కాలనీలలో ఆదివారం శుభోదయం ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో వెంకటాపురం తండా, పరమేశ్వరపురం కాలనీలలో టిడిపి నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసాయని, గత కౌన్సిలర్ ఎన్నికల్లో పెనుకొండ పట్టణంలో వైసిపికి మున్సిపాలిటీ కౌన్సిలర్లను 18 మందిని గెలిపిస్తే పెనుకొండ పట్టణానికి ఒరిగిందేమీ లేదన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక పెనుకొండ నియోజకవర్గం లో 100 కోట్ల నిధులతో మంత్రి సవితమ్మ నూతన రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, నూతన బోర్ వెల్స్, త్రాగునీటి పైప్ లైన్లు మంజూరు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

డిఎస్సీ నోటిఫికేషన్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు, దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఉచిత ఇసుక, ఉచిత కుట్టు మిషన్లు ట్రైనింగ్ ప్రోగ్రాం,వచ్చే ఖరీఫ్ సీజన్లో జులై నుంచి రైతు సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం జున్ నుంచి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు జమవుతుందన్నారు. పెన్షన్లను వృద్ధులకు వితంతువులకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగింది, వికలాంగులకు రూ.3 వేల నుంచి 6 వేలకు పెంచినట్లు చెప్పారు. కిడ్నీ బాధితులకు రూ.10 వేలు ఇస్తామన్నారు. బెడ్ పేషెంట్లకు రూ.15 వేలు ఇస్తున్నామన్నారు. వెంకటాపురం తండా కాలనీలో పరమేశ్వర పురం కాలనీలో గత వైసిపి ప్రభుత్వంలో రోడ్లు గాని డ్రైనేజీలు గాని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు.

పాముదుర్తిలో వైద్య శిబిరం..

విశాలాంధ్ర-బుక్కపట్నం : పాముదుర్తి గ్రామం నందు సత్యసాయి యూనివర్సిటీ వారిచే నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు భారీగా పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. యునైటెడ్ కింగ్డమ్ కు చెందిన డాక్టర్లు, ప్రత్యేక డాక్టర్ల బృందం చే 173 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 20 మందికి మెరుగైన వైద్య చికిత్స కోసం పుట్టపర్తి, బెంగళూరు హాస్పటల్ కు పంపించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సత్య సాయి బాబా ఆశీస్సులతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన చేశామని కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, డాక్టర్ల బృందం సుమ, ప్రశాంత్, నిఖిల్, కృష్ణంజి, సీమ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత రక్త నాళాల వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం : ఉచిత రక్త నాళాల వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం శుభదాయకమని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామాప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం వారు పట్టణంలోని మాధవ నగర్‌లో గల శ్రీ సత్యసాయి భజన మందిరంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం నిర్వహించారు. నామ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్-హైదరాబాద్ వారి సహకారంతో రూ. 5 వేల విలువైన రక్తనాళాల సర్జన్ కన్సల్టేషన్ అండ్ వైద్య పరీక్షలను ఉచితంగా రోగులకు అందించామని చెప్పారు. పుట్టపర్తి బాబా ఆశీస్సుల మేరకు ఈ శిబిరము నిర్వహణ మాకెంతో ఆనందము, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. రక్తనాళాల వైకల్యం, అర్తేరియా వెనస్ ఫిస్టులా, రక్తం గడ్డకట్టుట, కాళ్లు వాపు రావడం, ఉబ్బిన నరాలు, స్పైడర్, కాళ్లు లో రక్తం సరఫరా లేకపోవడం, సొరియాసిస్, మెదడుకు తగినంత రక్త సరఫరా లేకపోవడం లాంటి జబ్బులకు హైదరాబాద్ వైద్యులు డాక్టర్ సోమాచారి, డాక్టర్ స్వాతి లచే ఉచితంగా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏసియన్ వాస్కులర్ హాస్పిటల్ హైదరాబాద్ జోనల్ ఇన్చార్జ్ సురేంద్ర, బాబా సేవకులు చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

చిరుత సంచారంతో భయపడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రం కొండ ప్రాంతానికి అనుకుని ఉండడంతో సంవత్సరం నుండి చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గేదె, మేక గొర్రెలపై దాడి చేసి ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని, ఫారెస్ట్ అధికారులు సంఘటన జరిగిన సందర్భంలో తూతు మంత్రంగా పర్యటించి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన పత్తాలేకుండా పోతున్నారన్నారు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో అలాగే ఆదివారం ఉదయం 11 గంటలకు చిరుత గ్రామ సమీపంలోని కొండలో కనిపించడంతో గుడిబండ గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు చిరుత పులి చిరుత పులి పిల్లలను బంధించి దట్టమైన అడవిలో వదిలిపెట్టాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని తెలుగుతల్లి సర్కిల్‌లో ఏఐటీయూసీ అనుబంధంఆటో కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఏఎస్ఐ మారుతిరావు రిబన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించారు. ప్రజల దాహార్తి తీర్చాలని ఉద్దేశం ఆటో కార్మికులకు రావడం చాలా మంచి కార్యక్రమమని అభినందించారు. మద్యం సేవించి ఆటోలు నడపరాదని తెలిపారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా నాయకులు రమేష్, వెంకటరాముడు, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు రంగప్ప, నాగరాజు, హనుమంతు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల కేంద్రంలో ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబ్జాన్ ఆధ్వర్యంలో ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పహల్గాం కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులు ఏ మతస్థులైన.. దేశస్థులైన వారిని కేంద్ర ప్రభుత్వం వెంటనే అంతమందించాలని కోరారు అలాగే ఈ కాల్పులలో ఎవరైతే మరణించారో వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆవాజ్ కమిటీ సభ్యులు దేశం కోసం ముందుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబ్జాన్ చికెన్ రఫీ రహీం టైలర్ ముస్తఫా బాబా ఫక్రుద్దీన్ అల్లా బక్షు పకీరప్ప పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర- బత్తలపల్లి: స్థానిక ఎస్ కే జి ఎం జూనియర్ కళాశాల లో 2008-2010 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఎస్కే జీఎం కాలేజ్ సంస్థాపకులు ఈశ్వరయ్య ప్రిన్సిపాల్ జ్వాలరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నందుకు గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నందుకు తమకు ఎంతో ఆనందం కలిగిస్తుందని చెప్పుకొచ్చారు. అధ్యాపకులు పాపన్న, సూర్యనారాయణ, వన్నూరు సాహెబ్, నాగరాజు సన్మానించారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983- 84 ఏడాదిలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ చదువులు పది తోనే ముగిసాయని కాని తమ పిల్లలు మాత్రం బీటెక్, ఎంబిబిఎస్, సాఫ్ట్వేర్ ఉన్నత చదువులతో మంచి స్థాయికి చేరారని ఇది ఎంతో ఆనందంగా ఉందని మరికొందరు వేదికపై మాట్లాడారు. అప్పటి ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, జమాల్ బాషా బాబా ఫక్రుద్దీన్ లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు శ్రీనివాస రాజు, వై.నరసింహులు, మహేశ్వర్ రెడ్డి, గొర్తిపల్లి మండి మహబూబ్ బాష, వై. యరదొడ్డెప్ప, రాజా ప్రసాద్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హత్య బాధాకరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : కర్నూలు జిల్లా ఆలూరులో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ హత్యకు గురికావడం బాధాకరమని పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హంతకులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయన్నారు. దీనికి నిదర్శనం ఈ హత్య జరగడమే అని అన్నారు. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

5 కోళ్లు 6,100 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-తలుపుల : లక్కసముద్రం శివారు ప్రాంతంలో కోడి పందెం రాయుళ్లు కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో హుటా హుటిన స్థానిక ఎస్సై నరసింహుడు సిబ్బంది కలిసి కోడిపందెం స్థావరంపై దాడి చేసి 5 కోళ్లు ఏడుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద 6,100 నగదు 5 మొబైల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. మరో ఇద్దరు తప్పించుకున్నారు.

పేదలకు ఆరోగ్యాన్ని అందిస్తాం..



విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మా లక్ష్యమని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, నిర్వాహకులు దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయం ఆవరణలో దాసరి వెంకటేశులు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. 273 మంది రోగులకు ప్రత్యేక వైద్య నిపుణులు చే వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడు మందులను కూడా అందించామన్నారు. దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కుమారుడు నారాయణస్వామి అండ్‌సన్స్, దాసరి కమలాక్షి వ్యవహరించారన్నారు. డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, డాక్టర్ వెంకటేశులు, డాక్టర్ సాయి శ్వేత, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ విట్టల్, డాక్టర్ మహేష్, డాక్టర్ సతీష్ లు వైద్య చికిత్సలను అందించినట్లు చెప్పారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 28, ఏప్రిల్ 2025

ఉపాధి కార్మికులు బలి

పనికి పోతామంటే లేదంటున్నారు

శింగనమల ఉపాధి కార్మికుల ఆవేదన

కార్మికుల గోడు పట్టించుకుండే నాథుడే లేడు

మండల స్థాయి అధికారులకు సూచనలు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల కేంద్రంలో ఉపాధి కార్మికులపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, ఉపాధి పనికి పోతామంటే పని లేదు ఎస్టిమేషన్లు లేవు తర్వాత వారం పోదురు అంటూ అధికారులు కూలీల పట్ల కాలయాపన చేస్తున్నారని ఉపాధి కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ మే నెలలో ఉపాధి కార్మికులకు అలవెన్స్ లు వస్తాయనుకొని ఎదురు చూస్తున్న తరుణంలో నోట్లో వెలక్కాయ పడిన చందంగా తయారైందని ఉపాధి కార్మికులు మండిపడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రతి ఉపాధి కార్మికునికి పనులు కల్పించాలని చేస్తున్న మండల స్థాయి అధికారులు ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సోమవారం పని కావాలని కోరిన ఉపాధి కూలీలకు శనివారం సాయంకాలమే డిమాండ్ ఫారం ఇస్తే అందులో యూజర్ నేమ్, పాస్వర్డ్, మస్టర్ నెంబర్లు, ఐడిలు, వస్తాయని, వీటిని చూసుకొని సోమవారం ఉదయాన్నే పనికి వెళ్లచ్చని అనుకుంటే శనివారం డిమాండ్ ఫారాలు ఇచ్చే నాథుడే కరువయ్యాడని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, శనివారం డిమాండ్ పత్రాలు ఇవ్వకుండా ఉద్యోగులు పనిలేదంటే మండల స్థాయి అధికారులకు తెలిపితే ఉపాధి కార్మికుల మాటలు పెడచెవిన పెడుతున్నారని, శింగనమల మండలంలో ఎంపీడీవో రెండు మండలాలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తూ పని భారం అధికమైనందున ఉపాధి హామీపై ఎక్కువ మక్కువ చూపనందున నీరుగారి పోయే విధంగా ఉందని మండలంలో ఏపీవో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి పని కల్పించమంటే ఎఫ్ఏ మీద టీఏలు టి ఏ ల మీద ఎఫ్ఏ లు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఉపాధి పనులు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు గమనించి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని ఉపాధి పనిని కల్పించాలని కోరుతున్నారు.

రోడ్డుపై మురుగునీటి ప్రవాహాన్ని నియంత్రించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, శివాలయం దేవాలయం సమీపంలో నందలపాడు, రైల్వే స్టేషన్ వెళ్లే రహదారిలో రోడ్డుపై మురుగునీటి ప్రవాహాన్ని నియంత్రించాలని రైల్వే స్టేషన్ వెళ్లే ప్రయాణికులు, పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి సన్యాసయ్య మఠం కాలనీ నుండి ఈ మురుగు నీరు అంతా వస్తూ రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ మురుగు నీరు రాకుండా నియంత్రించడానికి మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చెప్పటం లేదు. దీంతో నందలపాడు, రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ఆ మురుగునీరులో వెళ్లాల్సిందేనని వాపోయారు. నిత్యం రోడ్డుపై మురుగునీరు పారుతుండడంతో ఆ ప్రాంతంలో దోమలు వృద్ధి చెంది ప్రజలు విష జ్వరాల బారినపడి ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దేశంలో నెంబర్ వన్ గా కీర్తి ప్రతిష్టలు గడించిన తాడిపత్రి మున్సిపాలిటీలో ఇలా రోడ్డుపై మురుగునీరు పారుతుండడం అవమానీయమని రైల్వే స్టేషన్ వెళ్లే ప్రయాణికులు, ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ మున్సిపల్ అధికారులు రోడ్డుపై మురుగునీరు పారకుండా నియంత్రణ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, ప్రజలు కోరారు.

అన్న సంతర్పణలో మెట్టు గోవింద్ రెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ గ్రామంలోన ఆదివారం అమావాస్య రోజున రాయదుర్గం వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, కార్యకర్తలు అందరూ కలిసి శ్రీ చిక్కణేశ్వర స్వామి ఆలయం నందు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అందరూ అనంతరం చిక్కణేశ్వర స్వామి కళ్యాణమండపంలో అమావాస్య రోజున జరిగే అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మారెంపల్లి వారి అన్నదాన సంతర్పణ కార్యక్రమానికి విచ్చేసి అందరితో మాట్లాడారు. వైసీపీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోనే శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి కె.జయరాం తెలిపారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం8 గంటల నుండి 11గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, కథలు, క్రీడలు ఆటలు పోటీలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

రోడ్డుపై మురికిని తొలగించండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గొల్లపల్లి గ్రామ దళిత కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురికిని తొలగించేందుకు పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని దళిత కాలానికి చెందిన ప్రజలు కోరారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుద్ధ కార్మికుల కోసం గ్రామ పంచాయతీల నిధులతో ఆరు వేల రూపాయలు జీతం చెల్లిస్తున్నారు. మా గ్రామంలో పారిశుధ్య కార్మికులు చెత్త నుండి సంపాదన సృష్టించే తత్వం కనబడడం లేదని దళిత కాలానికి చెందిన శేఖర్ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి నీటిని తొలగించాలని కోరారు.

ప్రభుత్వ స్థలంలో చింత చెట్లు నరికివేత

విశాలాంధ్ర- పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని నాలుగో వార్డ్ నందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహము దగ్గర గత నాలుగు రోజుల క్రితం వచ్చిన భారీ గాలులకు ఒక చింత చెట్టులో ఒక కొమ్ము విరిగిపోవడంతో ఆ చెట్టును పూర్తిగా ఆదివారం నేలమట్టం చేశారు. చాలా సంవత్సరాల పైబడి పెంచిన చెట్టును నరికి వేయడం దారుణమని ఆ చెట్టును నరకడం వలన సాంఘిక సంక్షేమ వసతి గృహం కాంపౌండ్ గోడ కూడా కొంత కూలిపోయింది అధికారులు దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులను వివరణ అడగగా గాలి వానలకు ఆ చింత చెట్టు కొమ్మలు విరిగిపోవడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో కొట్టేయమని తెలిపామని వారు తెలిపారు.

ఆరోగ్యం పట్ల ప్రజలందరూ చక్కటి శ్రద్ధను కనపరచాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్యం పట్ల ప్రజలందరూ చక్కటి శ్రద్ధను కనపరచాలని పల్మాలాలజిస్ట్ డాక్టర్ కె.పూర్ణచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఊపిరితిత్తుల జాతి జబ్బుల ఉచిత వైద్య శిబిరమును హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊపిరితిత్తులు, చాతి జబ్బుల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణ చంద్ర వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందన్నరు. ఈ శిబిరంలో 88 మందికి ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అవసరమైన పరీక్షలకు 50 శాతంతో మాత్రమే రాయితీని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరమును ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల తీసుకున్న శ్రద్ధ పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి శిబిరమును నిర్వహించడం పట్ల కూడా ప్రజలు కృతజ్ఞతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ బాబా ఫక్రుద్దీన్, దిల్దార్, నర్సులు పాల్గొన్నారు.

స్వధా ఫౌండేషన్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం: స్వధా ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలను అనంతపురం జిల్లా నందు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల నందు సమావేశ మందిరంలో స్వధా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అమరావతి నందు కలెక్టర్ల సమావేశం రెండు రోజులపాటు నిర్వహించడం జరిగిందని, ఆ రెండు రోజుల సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు అనంతపురం గురించి రెండు రోజులు సమావేశంలో కూడా మాట్లాడడం జరిగిందని తలసరి ఆదాయం 13జిల్లాలలో అనంతపురం జిల్లా ఆరో స్థానంలో ఉందని కుమ్మరి గోదావరి జిల్లాలలో సాగునీరు ఎక్కువగా ఉంటుందని సంవత్సరానికి నాలుగు పంటలు పండించుకోవచ్చని అలాంటి అనంతపురం జిల్లా నందు వారి కంటే ఎక్కువ పండించే పంటలను ఆర్టికల్చర్,మైక్రో ఇరిగేషన్ ద్వారా అనంతపురం జిల్లా నుండి పండించడం జరుగుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఫ్రూట్ బాల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కాకుండా, ఫ్రూట్ బోల్ ఆఫ్ ఇండియాగా పేరు సంపాదించడం జరుగుతున్నదని తెలిపారు. ఢిల్లీలో ఎక్కువగా అనంతపురం నుండి ఎగుమతి చేసే పుచ్చకాయకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని, అలాగే దుబాయ్‌కి అనంతపురం జిల్లా నుండి పండించే బనానాను ఎగుమతి చేయడం జరుగుతున్నదని తెలిపారు. మన జిల్లాలో అధిక సంఖ్యలో ఎన్జీవోలు పనిచేస్తున్నాయని వాటిలో ఆర్ డి టి , సత్య సాయి, మొక్కలు నాటి కార్యక్రమం, ఆడపిల్లలను చదివించే కార్యక్రమం ఇలా చాలా ఎన్జీవోలు పనిచేస్తున్నాయని అనంతపురం జిల్లా ఎడారి ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అనే విషయాన్ని ప్రజలందరూ మరిచిపోవాలని అన్నారు.అందరికీ మంచి చేయాలని ఉద్దేశంతో ఉంటుందని నేను ఎవరి నుంచో లాభ పొందాను వారికి నేను వెనక్కి తిరిగి ఇవ్వాలని తపన ఉంటుందని అలా చేసేవారిలో రాజేష్ గారు శ్వేదా ఫౌండేషన్ వారికి ఉందని అన్నారు. నిరుపేద ప్రజల కుటుంబాలకు పిల్లలకు ఆదుకుని వారికి ఉన్నత చదువులు చదివించుటకు ఆర్థిక సహాయం, ఉన్నత విద్య కోసం శిక్షణలు , వారికి గైడ్ చేసి, వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు చేపట్టే కార్యక్రమాలను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి, వారికి స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ట్యాబ్ లు, ఇచ్చి వారికి అందించి, మంచి చదువులు, మంచి ఉద్యోగాలను అందించే విధంగా సహాయం చేసి నిరుపేద కుటుంబాలలో అభివృద్ధి చెందినందుకు గత 15 సంవత్సరాలుగా కృషి చేస్తున్నందుకు స్వధా ఫౌండేషన్ వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో చిన్ని, స్వాతి, సమీన్ తాజ్, మహేష్ ఈ సంస్థ ద్వారా లబ్ధి పొంది వారి జీవితానికి బంగారు భవిష్యత్తును ఈ ఫౌండేషన్ ద్వారా అందించిన విషయాలను తెలియజేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. స్వధా ఫౌండేషన్ ఒక తపన తో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి జరుగుతున్నదని, ఇలాంటి అనేక కార్యక్రమాలను అనంతపురం జిల్లాలో చేపట్టాలని, అలాగే ఇక్కడ శిక్షణ పొందుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటూ, అలాగే మీరు సాగించే ఈ ప్రయాణంలో ప్రభుత్వం ద్వారా మీకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, స్మార్ట్ ఫోన్లు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవిఈవో వెంకటరమణ నాయక్, స్వధా ఫౌండేషన్ నిర్వాహకులు రాజేష్, రామ్, దివ్య, విద్యార్థినీ, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రభుత్వానికి సమాంతరంగా పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఆర్డీటీ సంస్థ పనిచేస్తుందని అయితే సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువు పీడితమైన అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు, దళిత గిరిజనులకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం, పొదుపు సంఘాలు, వికలాంగులు, క్రీడలు, ఉన్నత విద్య ప్రోత్సాహం రైతాంగాన్ని ప్రోత్సహించే చర్యలు కూలీలకు ఉపాధి, యువతకు శిక్షణ లాంటి అనేకం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతపురం జిల్లాతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో 21 జిల్లాలలో 150 మండలాలలో 4.51లక్షల కుటుంబాలకు వివిధ రంగాలలో సేవలను అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం 300 కోట్ల రూపాయలు కు పైగా వివిధ సంస్థలు, ప్రజల నుండి దాతల సహకారంతో నిధులు సేకరించి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకుండా నిలిపివేయడమంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించడానికి కేంద్రం ప్రభుత్వంతో చర్చలు జరపాలన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డిటీ సేవలు నిలిచిపోతే ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధి ఆగిపోతుంది అన్నారు. అనంతపురం జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా ప్రతినిధులు ఆర్డిటీ సంస్థ మనుగడ కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

గ్రంథాలయంలో ఉచిత విజ్ఞాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం 8 గంటల నుండి మధ్యాహ్న 12గంటల వరకు రోజు వివిధ అంశాలతో కూడిన ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించటం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కమ్మన్న మాట్లాడుతూ ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా డ్రాయింగ్ పెయింటింగ్ పేపర్ క్రాఫ్ట్ స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, టిక్స్, కథలు, చెప్పబడును వ్రాయించుట పుస్తకాలు చదివించుట సాంస్కృతిక క్రీడా రంగాలపై అలహాదకరమైన వాతావరణంపై ఉచిత విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో 8 సంవత్సరాల నుండి విద్యార్థి, విద్యార్థులు 15సంవత్సరాల వరకు పాల్గొనవచ్చునని ఈ విషయము యొక్క ఉద్దేశం ఏమిటంటే పిల్లలు మొబైల్ ఫోను దూరంగా ఎండలు విపరీతంగా పెరిగిపోవడంతో పిల్లలు ఆరోగ్యం ఉండాలని అలహాదాకరమైన వాతావరణంలో ఉండాలని ఈ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుంది కావున ఉపాధ్యాయ ఉపాధ్యాయుడు అలాగే విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు గుంతకల్ పుర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

5న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: మే నెల ఐదవ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు పెద్దన్న సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష తెలిపారు. ఈ సందర్భంగా వారు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో అనేకమంది పేదలు, దళితులు గిరిజనులు మైనారిటీలు వెనుకబడినటువంటి వర్గాల వారు ఇల్లు లేని వారు అనేక చోట్ల కొట్టాలు, గుడిసెలు వేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసి, ఇండ్లను కట్టించాలని వారు తెలిపారు. జిల్లాలో 20 సంవత్సరాల కిందట మడకశిర లేపాక్షి ప్రాంతాలలో సెట్ రసాయన పేరుతో లేపాక్షి హట్టు పేరుతో వేల ఎకరాల పరిశ్రమల పేరుతో ప్రభుత్వం తీసుకున్నప్పటికీ ఇంతవరకు పరిశ్రమలు ఏర్పాటు చేయక రైతులు పరిశ్రమల్లో ఇచ్చిన భూములలో, అదే రైతు సాగు చేస్తున్నారు అని, వారికి ఆన్లైన్లో రైతుల పేర్లు పొందుపరిచి పాసుబుక్కులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో త్రాగునీరు, రోడ్లు, వీధిలైట్లు ,ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు, హంద్రీనీవా పదివేల సెక్యులర్ సామర్థ్యంతో కాలువలు వెడల్పు చేయాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని చెరువులకు నీటితో నింపి ఆయకట్టు ఏర్పాటు చేసి కాలువ లైనింగ్ పనులను ఆపి తదితర సమస్యల పైన కలెక్టర్ కార్యాలయం వద్ద మే 5వ తేదీన ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ ధర్నాలో అత్యధిక సంఖ్యలో ప్రజలు కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శులు ఆదినారాయణ, హైదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీపై అబండాలు వేయడం మంచిది కాదు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని బండూరు గ్రామ సర్పంచ్ రాధిక భర్త వైసీపీ నాయకడు రాజుకుమార్ చేసిన తప్పులను టీడీపీ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పైన స్థానిక నాయకులపై అబండాలు వేయడం జరికాదు అని టీడీపీ నాయకులు గంట శ్రీనివాసరావు, ఎర్రితాత అన్నారు. తనపై టీడీపీ ప్రభుత్వం అక్రమకేసులు పేడుతున్నారని వైసీపీ నాయకుడు రాజ్కుమార్ ఆరోపించడంపై వారు ఖండించారు. ఆదివారం వారు విలేకర్లుతో మాటాడుతు గతంలో వైసీపీ నాయకుడు రాజ్కుమార్ అధికారన్ని అడ్డుపెట్టుకొని అక్రమకేసులు పెడుతూ ఇబ్బందలు కు గురిచేశారని అరోపించారు. దేవగిరి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు భూమిని అక్రమించుకుని సాగు చేసుకోన్నాది వాస్తవం కాదా. ఉద్దేహాళ్ గ్రామంలో అక్రమణలో కంప్లెక్స్ కడుతు ఇళ్లకు వేళ్ళె రోడ్డుకు ఇబ్బంది కలుగుతుందని అడిగితే దుర్గప్రసాద్, గంట శ్రీనివాసురావును పోలీస్టేషన్లో గంటల కొద్ది నిలబెటించి అప్పటి ఎస్ఐలతో బెదించలేదా అని ప్రశ్నించారు. బండూరు గ్రామానికి చెందిన పెద్దవిరితాత కుటుంబన్ని 11 రోజుల పాటు గ్రామ బహిష్కరణ చేయించలేదా అని నిలదీశారు. ఈరోజు నీ వైసీపీ పార్టీ నాయకులే నీకు మద్దతుగా రావడం లేదు వారిని బతిమిలాడి గోవిందరెడ్డిని, మండలంలో వైసీపీ నాయకలను రప్పించి హం గ్రామ చేయించి నీ రాజకీయం కోసం ర్యాలీ చేయించి కేసులు అయ్యే విదాంగా ప్రవర్తించావు అని అన్నారు. నీకుట్రలు ఏవరికి తెలియవు అన్నారు. అక్రమంగా కరెంట్ వాడుతు పట్టుబడి టీడీపీ ప్రభుత్వం, నాయకుల పై నిందలు వేస్తవా నిగ్గులేదా నీకు అన్ని నిలదీశారు. అధికారన్ని అడ్డుపెట్టుకొని అనేక దౌర్జన్యాలు చేసి ఈరోజు నీతి మాటాలు మాట్లాడతావా అన్నారు. ఇంటి పట్టాలు పేదలుకు అన్యాయం జరగుతుందని బిజెపి నాయకులు నిలదీస్తే పోలీసుల సమక్షంలోని బిజెపి నాయకుడు హీరోజ రావు పై దాడి చేసి అక్రమ కేసు పెట్టించావు అని అన్నారు. కోడిపీ పైన నాయకులుపై ఆరోపణలు చేస్తే తగిన మూల్యం దేల్లించుకోవల్సి ఉంటు ందని హెచ్చారించారు. అధికారన్ని అడ్డు పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడినందు వల్లే అవి భయటకు వస్తున్నాయని వారు అన్నారు.

ఎమ్మెల్యేల ఆత్మీయ అభినంద సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ఉరవకొండ: మే 4న మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న "మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలని (ఎంఈఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉరవకొండలో అభినందన సభకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఏంఈఎఫ్ జిల్లా గౌరవ సలహాదారుడు సాకే భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొని మాట్లాడుతూ.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్. రాజు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,నంది కొట్కూర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన సందర్భంగా వారిని అభినందిస్తూ సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగలకిచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అమలుకోసం ఆర్డినెన్స్ జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి మరియు ఎన్ డి ఏ కూటమి పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత రావు,జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, ఉరవకొండ నేతలు మీనుగ భాస్కర్,వంశీ, రామకృష్ణ, అశోక్, ఆదినారాయణ,ఓబులేసు, ప్రసాద్ బాబు, వన్నప్ప, లాల్ ప్రసాద్, దేవిడ్ , రాజు ఆది, సంపత్ కుమార్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సంతకు వచ్చినటువంటి గ్రామీణవాసులకు,పేదలకు,యాచకులకు అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం నారాయణ సేవలో భాగంగా సుమారు 200 మందికి అన్నదానం, త్రాగునీరు, అందజేశారు. ఈ కార్యక్రమానికి పుట్టినరోజు జరుపుకుంటున్న సరస్వతమ్మ, మారుతి ప్రసాద్ రెడ్డి యొక్క జన్మదిన సందర్భంగా ఈ సేవా కార్యక్రమానికి సహకరించి, మాకు ఈ సేవభాగ్యాన్ని కలిగించినారు. మారుతి రెడ్డికి శతమానం భవతి ఆశీర్వాదముతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుచు,బాబా అనుగ్రహ ఆశీస్సులు కలిగి ఉండాలని కోరుకుం టున్నామనీ సత్యసాయితాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.